ప్రచురణయోగ్యమైనది

# భారత దేశపు సర్వోన్నత న్యాయస్థానము
## సివిల్ అప్పీలేట్ అధికారపరిధి
## సివిల్ అప్పీలు నెంబరు. 3311/2015

**ఎస్.పి. మిశ్రా మరియు ఇతరులు** ....... **అప్పీలుదారులు**

**వర్సెస్**

**మహమ్మద్ లైఖుద్దీన్ ఖాన్ మరియు ఇతరులు** ...... **ప్రతివాదులు**

తీర్పు

ఆర్. సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి.

1. రెండవ సీనియర్ సివిల్ జడ్జి , సిటీ సివిల్ కోర్టు , హైదరాబాదులో,ఒ.ఎస్.నెంబర్.580/1980లోని ఇ.పి. నెంబర్.122/2003 లోని ఇ.ఎ. నెం.6/2005లోతేది. 01-02-2006నాడు జారీ చేసిన ఉత్తర్వులను , ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము, హైదరాబాదు వారు స్థిరపరుస్తూ తేది.09-04-2009 నాడు జారీ చేసిన సి.ఆర్. పి.నెం.4894/2006లోని అప్పీలుదారుల ద్వారా ఈ సివిల్ అప్పీలు దాఖలు చేయడమైనది.

2. పైన చెప్పబడిన ఉత్తర్వు ద్వారా , లెర్నడ్సెకండ్ సీనియర్సివిల్ జడ్జి , సిటీ సివిల్ కోర్టు , హైదరాబాద్, వారు సివిల్ ప్రొసీజర్కోడ్ 1908(క్లుప్తంగా 'సి.పి.సి.') సెక్షన్ 47లోబడి ప్రతివాది దాఖలు చేసిన దరఖాస్తును అనుమతించినారు.

3. ఇందలి అప్పీలు దారుల ందరూస్వర్గీయ శ్రీ జయనారాయణ్ మిశ్రా యొక్క చట్టపరమైన వారసులు మరియు ప్రతివాదులందరు స్వర్గీయ శ్రీమతి హస్మతున్నీసా బేగం యొక్క చట్టపరమైన వారసులు స్వర్గీయ శ్రీ జయనారాయణ్ మిశ్రా మరియు స్వర్గీయ శ్రీమతి హస్మతున్నీసా బేగం తమ జీవిత కాలంలో తేది. 14-04-1982న భాగస్వామ్య దస్తా వేజు వ్రాసుకున్నారు. సదరు భాగస్వామ్య దస్తా వేజులో చెప్పబడినట్లు , స్వర్గీయ శ్రీమతి హస్మతున్నీసా బేగం సుమారు 22,253చదరపు గజముల విస్తీర్ణము గల్గి నిర్మాణములతో కూడియున్నది నెం. 156-159 గల

పైగా ప్రహరీలోనున్నదీయైన ఖాళీ స్థలమునకు యజమాని అర్బన్ ల్యాండ్ (సీలింగ్ మరియు రెగ్యులేషన్) చట్టం , 1976 నందలి క్లాజ్ 20 (1) (బి) క్రింద భారత ప్రభుత్వం , రక్షణ మంత్రిత్వశాఖ, క్రొత్త ఢిల్లీ వారి నుండి మినహాయిం పు పొందిన తదుపరి , ఇరువురు భాగస్వాములు 'పైగా' ఆవరణలో అంతర్భాగమైన భూమిని అభివృద్ధి చేయుటకై రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగించుటకు భాగస్వామ్యులయినారు.

4. స్వర్గీయ శ్రీ జయ నారాయణ్ మిశ్రాచే దాఖలు చేయబడిన ఒ.యస్. నెం.580/1988లోని వాది అయనతేది.04-01-2001నాడు మరణించినారు , ప్రతివాదులపూర్వీకులు, స్వర్గీయ శ్రీమతి హష్మతున్నీసా బేగం తేది. 17-05-1996న మృతి చెందినారు. జీవిత కాలములో, అప్పీలుదారుల పూర్వీకుడు స్వర్గీయ శ్రీ జయ నారాయణ్ మిశ్రా, హైదరాబాదులోని రెండవ అదనపు న్యాయమూర్తి , సిటి సివిల్ కోర్టు నందు ఒ.ఎస్.నెం. 580/1988తో ఈ క్రింది ఉపశమనములను హక్కుగా కోరుతూ దాఖలు చేసినారు :

"1. 3,381చదరపు మీటర్ల విస్తీర్ణంలో,భూవిభజనప్రణాళిక కొనసాగించుటలోను, ఆస్థిని అభివృద్ధి చేయుటలోను,మరియు వాటి క్రమములోప్రతివాది మరియు ప్రతివాది ద్వారాహక్కు కోరుఅందరు వ్యక్తులనునిరోధించుచూప్రతివాదికి విరుద్ధముగా శాశ్వత నిషేదాజ్ఞను మంజూరు చేయుట;

2.సికింద్రాబాదులోని ఎస్.పి.రోడ్ వద్ద ఉన్న పైగా కాలనీలో భాగమైన 3,381 చదరపు మీటర్ల భూమిని మంజూరుచేయడానికి అనుమతికోసంకంటోన్మెంట్ బొర్డుకు సమర్పించే లే అవుట్ మరియుఇతర పత్రాల పైసంతకము ,చేయునట్లు ప్రతివాదికి తప్పనిసరినిషేదాజ్ఞని మంజూరు చేయడంమరియు ఖర్చుల కొరకు."

5. పేర్కొన్న దావాలో తేది. 14-07-1993 నాడు , విచారణ న్యాయస్థానము , ఈ క్రింది ఉపశమనములను మంజూరు చేస్తూ, డిక్రీ జారీ చేసినది:

"1. సూట్ షెడ్యూల్ఆస్థికి సంబంధించి అభివృద్ధి పనులు ,మరియు అందలి అమ్మకాలను,చేపట్టుటను, ప్రతివాదులు ,మరియు ప్రతివాదులద్వారా హక్కుకోరు అందరు వ్యక్తులు,శ్వాశతముగానిరోధించబడినారు ;

2. సూట్ షెడ్యూల్ఆస్థికి సంబంధించి అనుమతులు కొరకు ,సికింద్రాబాదు క ంటోన్మెంట్ బొర్డుకు సమర్పించు భూ విభజన లె అవుట్ ప్రణాళిక మరియు ఇతర దస్తావేజుల మీద సంతకము చేయుటకు ప్రతివాది ఆజ్ఞాపించబడినాడు ;

3. ప్రతికక్షిదారు తమ సొంత ఖర్చులను భరించాలి ."

**6.** అసలు వాది మృతి చెందిన తరువాత , వాది యొక్క చట్టబద్ధమైన వారసులు , విచారణ న్యాయస్థానములో ఈ క్రింది ఉపశమనములు కోరుతూ , ఎగ్జిక్యూటివ్ పిటిషన్ ను దాఖలు చేసి యున్నారు :

"1. సూట్ షెడ్యూల్ ఆస్థికి సంబంధించి , అనుమతికొరకు ,సికింద్రాబాదు, క ంటోన్మెంట్ బొర్డుకు సమర్పించు భూ విభజన ప్రణాళికపై న్యాయ నిర్ణేత ప్రతివాదులు నెం. 2 నుండి 4 వరకు సంతకము చేయుటకు ఆజ్ఞాపించుటకు ;

2. అదనపు భూమి అభివృద్ధి కొరకు కేటాయించిన , కొత్త / సవరించబడిన భూమి విభజనప్రణాళికమీద సంతకము చేయుటకు;

3. భూవిభజన ప్రణాళికసమర్పించబడిన ,అదనపు భూమిలోనికి ప్రవేశము కల్పించుటకు , సరియైన స్థలములో, ముందు నుంచి ఉన్నట్టి సరిహద్దు గోడను పడగొట్టుటకు;

4. తదుపరి,10 సంవత్సరములవరకు, కంటోన్మెంట్ బోర్డునకు నీటి సరఫరా,కొరకుండాఉండునట్లు,లేఖ పై సంతకముచేయుట కొరకు ;

5. అదనపుభూమి యొక్కఅభివృద్ధికిసంబంధించి,ప్రస్తుతము లేదా భవిష్యత్తులోఅవసరమయ్యే అన్ని ఇతరదస్తావేజులపై సంతకము చేయుట కొరకు ;

5. సి.పి.సి. నందలి సెక్షన్ 151 ,మరియురూల్32 మరియు 34, ఆర్డర్ XXI క్రింద,సూట్ భూమి కొనుగోలు దారుల పక్షములో,రిజిస్ట్రేషన్ చేయుట కొరకు అమ్మక దస్తావేజుల అమలు, మరియు మెమో సమర్పించుట కొరకు

6. క్రింది ఎగ్జిక్యూటివ్ పిటిషనులో డిక్రీ చెల్లనిదని , మరియు అమలు వీలు కానిదని , అమలు దరఖాస్తును కొట్టి వేయాలను ఉపశమనమును కోరుతూ , సి.పి.సి, విభాగము 47 క్రింద దరఖాస్తునురెండవ సీనియర్ జడ్జిహైదరాబాదులోని సిటీ సివిల్ కోర్టులో ,ఇ.ఎ.నెం.6/2005ను ప్రతివాదులు దాఖలు చేసినారు తేది. 01-02-2006 నాటి అత్యంత సహేతుకమైన ఉత్తర్వు

జారీ చేయుట ద్వారా , సిటీ సివిల్ కోర్టు హైదరాబాదు , సి.పి.సి , విభాగము 47 క్రింద దాఖలైన దరఖాస్తును రెండవ సీనియర్ జడ్జిఅనుమతి ంచినారు. సదరు ఈ ఉత్తర్వును సవాలు చేస్తూ , ప్రతివాదులు, హైదరాబాద్ నందలి , ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము నందు సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు. 4894/2006ను దాఖలు పర్చినారు.ప్రతివాదుల పూర్వీకులైన సర్గీయ శ్రీమతి హష్మతున్నీసా బేగంకు విరుద్ధముగా పొందియున్నడిక్రీ , చట్టబద్ధమైన వారసులపై అమలు పర్చవీలుకాదని, నిర్ణయిస్తూ క్రింది కోర్టుఇచ్చిన ఉత్తర్వును ఉన్నత న్యాయస్థానము స్థిరపర్చినది.

7. అప్పీలుదారుల కొరకు హాజరైన విజ్ఞ న్యాయవాది ఏ. సుబ్బారావు , మరియు ప్రతివాదుల కొరకు హాజరైన విజ్ఞ న్యాయవాది శ్రీ బి. ఆది నారాయణ రావు , శ్రీ వెంకటేశ్వర రావు అనుమోలు , రికార్డులో ఉన్న న్యాయవాది వారి వాదనలుమేము వినినాము.

8. అప్పీలుదారుల తరుపున హాజరైన లెర్నడ్ న్యాయవాది శ్రీ ఏ.సుబ్బారావు వాదిస్తూచెప్పినదేమనగా భాగసామ్య దస్తావేజు ప్రకారము , కక్షిదారులలో ఏ ఒక్కరైనా మరణించినసందర్భములో, వారి వారసులుభాగసామ్య వ్యాపార సంస్థలో, స్వయం చాలకముగా భాగస్యామ్యులు కాగలరు , మరియు భాగస్యామ్యములో ఊహించిన ప్రయోజన వ్యాపారము పూర్తిగా జరుగు వరకు వ్యాపార సంస్థలో భాగసామ్యులుగా కొనసాగగలరు. మరియు భాగస్యామ్యులైన అటువంటి చట్టబద్ధ వారసులు అవే హక్కులు కలిగి ఉందురు మరియుమరణించిన భాగస్యామి వలె అవే భాద్యతలకు , లోబడి ఉండెదరు. తేది . 14-04-1982 నాటి భాగసామ్య దస్తావేజులోని షరతులు ఈ క్రింది విధముగా నున్నవి :

" వ్రాత పూర్వక పరస్పర ఒప్పందము ద్వారా తప్ప , ఈ భాగస్వామ్యము , వెంచర్ పూర్తయ్యేవరకు, రద్దు చేయబడదు.ఏ ఒక్క కక్షిదారుని మృత్యువు సందర్భములో , వారికి చెందిన చట్టబద్ధమైన వారసులు ,స్వయం చాలకముగా భాగస్వామ్య సంస్థలో భాగస్వామ్యులగుదరని కక్షిదారులు దీని ద్వారా స్పష్టముగా మరియునిర్ధిష్టముగా ఒప్పు కొనినారు.మరియు భగస్వామ్యముక్రింద ఉద్దేశించిన వ్యాపారము పూర్తి అగు వరకు ,వారు సంస్థలో భాగస్తులుగా వ్యవరించుట కొనసాగించవలెను మరియు అటువంటి భాగస్తులైన చట్టబద్ధ వారసులు , మృతుడైన భాగస్తునివలెనే ,అదే హక్కులు కల్గి ఉండి , అవే భాద్యతలు , మరియు జవాబు దారి తనమునకు లోబడి ఉండును. "

9. భాగసామ్య దస్తావేజులోని విషయములను సూచిస్తూ , అప్పీలుదారుల – పూర్వీకులు ద్వారా పొందిన డిక్రీ అమలు పర్చదగినదని , మరియు పూర్వపు భాగస్తుడి చట్టబద్ధ వారసులగు ప్రతివాదులకు విరుద్ధముగా అప్పీలు దారు తరపున హాజరౌతున్న విజ్ఞ న్యాయవాది శ్రీ ఎ. సుబ్బారావు వాదించినారు ట్రయల్ కోర్టు ,అంతేకాక ఉన్నత న్యాయస్థానము కూడా, ఫైనల్ డిక్రీ, ప్రతివాదులకు విరుద్ధంగా అమలు పర్చుటకు వీలుకాదని, పొరపాటుగా నిర్ణయించినది.

10. **ప్రభాకర ఆడిగా వర్సెస్ గౌరి మరియు ఇతరులు** ((2017) 4 ఎస్.సి.సి. 97)వ్యాజ్యములో ఈ న్యాయస్థానము యొక్క తీర్పుపై బలమైన విశ్వాసమును , విజ్ఞ న్యాయవాది ఉంచినారు.

11. 1932, భాగసామ్య చట్టములోని , సెక్షన్42 (సి)కిలోబడి , ఇద్దరు భాగస్తులు మాత్రమే ఉన్నారని, మరియు భాగస్తులలో ఒకరి మరణము పై భాగసామ్యము రద్దగునని , వేరొక పక్క, ప్రతివాదుల సీనియర్లెర్నడ్ న్యాయవాది , శ్రీ బి. ఆది నారాయణ రావు యొక్క వాదన వ్యాజ్య మాడబడిన హక్కు చదువవీలైనప్పుడు , అట్టి సందర్భములో మాత్రమే డిక్రీని అమలు చేయబడవచ్చుప్రతివాదులు భాగసామ్యముదస్తావేజులో భాగస్తులు కారని మరియు, భాగసామ్య దస్తావేజులోని ఏ క్లాజైనా శాసన సంబంధమైన నిబంధనలకు విరుద్ధముగా ఉన్నట్లైతే అవి చెల్లవుఅట్టి క్లాజులు ప్రభుత్వ విధానమునకు వ్యతిరేకము అని సమర్పించడమైనది భాగస్తులలో ఒకరు చనిపోయిన మీదట, భాగస్వామ్యమే రద్దయినప్పుడు పూర్వపు భాగస్వామి ద్వారా పొందిన డిక్రీ క్రింద అప్పీలుదారు హక్కు కోరుతూ, ప్రతివాదులకువ్యతిరేకంగా అమలు చేయజాలరు.

12. ఈ వ్యాజ్యములో , అసలు భాగస్వామ్య దస్తావేజులో భూ యజమాని / ప్రతివాదుల పూర్వీకులు స్వర్గీయ శ్రీమతి హష్మతున్నీసా బేగం అను పేరు గలవారు , మరియు ఇందులో అప్పీలుదారుల పూర్వీకుడైన స్వర్గీయ శ్రీ జయ నారాయణ్ మిశ్రాలు అనువారు ఇద్దరు మాత్రమేభాగస్తులనుటలో వివాదము లేదు.

14 . దాఖలైన వ్యాజ్యము , ఒ.ఎస్.నెం. 580/1988 నందు,అసలు వాది 14-07-1993 నాడు విచారణ న్యాయస్థానము నుండి డిక్రీ పొందినారు , అందులో ఈ క్రింది ఉపశమనములు మంజూరైనవి :

"1. ప్రతివాదులు ,మరియు ప్రతివాదుల ద్వారాహక్కు కోరుచున్న వారందరూ , ఆస్థి అభివృద్ధి పనులు కొనసాగించుట , మరియుసూట్ షెడ్యూల్ —ఆస్థి,అమ్మకము నుండి శాశ్వతముగా నిరోధించబడతారు ;

2. సూట్ షెడ్యూల్ఆస్థికి సంబంధించి అనుమతుల కొరకు,సికింద్రాబాదునందలికంటోన్మెంట్ బోర్డులో,సమర్పించుటకు భూ విభజన ప్రణాళికమరియు ఇతర దస్తావేజులపై సంతకము చేయుటకుప్రతివాది ఇందు మూలముగాఆజ్ఞాపించబడతాడు;

3. ప్రతి కక్షిదారు తమ సొంత ఖర్చులను భరించాలి."

15. అసలువాది యొక్క చట్టబద్ధమైన వారసుల ద్వారా , ఎగ్జిక్యూటివ్ పిటిషనలో కోరబడిన ఉపశమనములు పరిశీలించుట నుండి , దానంతట అదే ,ఎగ్జిక్యూటివ్ పిటిషన్ కోరబడిన ఉపశమనములు,అమలు చేయ కోర్టుడిక్రీ యొక్క పరిధిని మించిపోవుచున్నాయని ,ఇది బాగా పరిష్కరించబడినది. ఇ.ఎ.నెం.6/2005నందు విచారణ నాయస్థానము సమక్షాన పరిగణించుటకున్న ఏకైక ప్రశ్న ఏమైవున్నదంటే, అప్పీలుదారు యొక్క పూర్వీకులు పొందిన డిక్రీ, అప్పీలుదారు మీద అమలు చేయవచ్చునా , లేదా అనేది కొన్ని అనుకోని పరిస్థితులు జరిగినపుడు, సెక్షన్ 42 యొక్క 1932 భాగస్వామ్య చట్టము భాగస్వామ్యము రద్దు చేయు పరిస్థితులపై,వ్యవహరించునుచెప్పబడిన నిబంధన ప్రకారము , భాగస్వామ్యుల మధ్య ఒప్పందమునకు లోబడి, ఒక సంస్థ ఎప్పుడు రద్దు చేయబడును :

(ఎ) నియమిత కాలమునకు ఏర్పాటు చేయబడినట్లైతే, ఆకాల పరిమితి ముగిసినప్పుడు ;

(బి) ఒకటి లేకఎక్కువ ప్రయోజనములు లేక సంస్థలు చేపట్టుటకుఏర్పాటు చేయబడినచో , అందలి వాటి ముగింపు వలన;

(సి) ఒక భాగస్వామిమరణము ద్వారా , మరియు;

(డి) ఒక భాగస్వామిని దివాలా తీయడం ద్వారా.

16. చేతిలో ఉన్న కేసులో , ఇద్దరే భాగస్తులున్నందు వలన , ఒక భాగస్తుని మరణము వలన , భాగస్వామ్యమురద్దౌతున్నది.

17. భాగస్వామ్య దస్తావేజు ప్రకారము ,భాగస్తులలో ఏ ఒక్కరి మరణము సందర్భములోనైనా, వారి సంబంధిత వారసులు , స్వయం చాలకముగా , భాగస్వామ్య సంస్థలోభాగస్తులగుటకుభాగస్తులు అంగీకరించి యున్నారనునది వాస్తవము మరియు వారు సంస్థలో భాగస్తులుగా, భాగస్వామ్యములో ఊహించిన వెంచర్ పూర్తియగు వరకు కొనసాగెదరు

మరియు భాగస్తులైన అటువంటి చట్టబద్ధ వారసులు ,చనిపోయిన భాగస్తునివలెనెఅవే హక్కులు భాధ్యతలు కల్గియుండుదురు.

18. ఈదశలో గమనించవల్సిన దేమనగా , భాగస్తులలోని ఒకరి మరణము కారణముగా , ఒకసారిభాగస్వామ్యము ముగిసిన తరువాత స్వర్గీయ శ్రీమతిహష్మతున్నీసా బేగం యొక్క చట్టబద్ధ వారసులను చేర్చుకొనుటకు ,అందుకొనసాగుతుఎటువంటిభాగస్వామ్యము ఉండదు. తేది. 14-04-1982 భాగస్వామ్య దస్తావేజు ననుసరించి , స్వర్గీయ శ్రీమతి హష్మతున్నీసా బేగంకు వ్యతిరేకంగా స్వర్గీయ శ్రీ జయ నారాయణ్ మిశ్రా పొందిన తీర్పు మరియు డిక్రీ స్వర్గీయ శ్రీమతి హష్మతున్నీసా బేగం యొక్క చట్టబద్ధ వారసులను బద్దులుగా చేయ జాలరు , ఆవిధంగా వారిపై డిక్రీ అమలు పర్చుటకు వీలుకాదు. తేది. 14-04-1982 నాటి అసలు భాగస్వామ్య దస్తావేజులో స్వర్గీయ శ్రీమతి హష్మతున్నీసా బేగం యొక్క చట్టబద్ధ వారసులు భాగస్తులు కారు. అటువంటి చట్టబద్ధ వారసులు అట్టి ఒప్పందములో భాగస్తులు కానప్పుడు , అట్టి ఒప్పందము నుండి వెలువడు హక్కుల ప్రధానము లేక భాధ్యతా భారమును విధించుట అందలి కక్షిదారుపై తప్ప మూడవ భాగస్తుని పై చేయుట వీలు కాదు. ఒప్పందములోని భాగస్తులు తప్ప వేరెవ్వరు దాని క్రింద లేక అందు ఉత్పన్నమైన వాటి హక్కు కల్గి వుండురు. అటువంటి సూత్రము ఒప్పందము ప్రత్యేక బంధముగా తెలియును భారత భాగస్వామ్య చట్టము , 1932 నందలి సెక్షన్ 42(సి) కి లోబడిన న్యాయ ప్రవృత్తి వలన భాగస్వామ్యము రద్దు చేయబడినప్పుడు , డిక్రీ ననుసరించి అమలు చేయుట అను ప్రశ్న తలెత్తదు , చనిపోయిన భాగస్తుని చట్టబద్దమైన వారసుల యొక్క ఒప్పుదల మరియు అంగీకారము లేకుండా , ఎటువంటి ఏక పక్షమైన ఒప్పందము ఉండదు. అసలు భాగస్తుల మధ్యలో కుదుర్చుకున్న ఒప్పందములో , మూడవ కక్షిదారునకు విరుద్ధముగా ఎటువంటి నిబంధనలుఉన్నచో , అట్టి నిబంధనలువారిని బద్ధులుగా చెయ్యజాలవు, 1932 , భారత భాగస్వామ్య చట్టములోని నిబంధనలకు , అట్టి భాగస్వామ్య దస్తావేజులోనినిబంధనలు విరుద్ధముగా ఉన్ననట్లైతే అని చెల్లవు , మరియు అమలు చేయలేనివి.అటువంటి నిబంధనలుప్రజావిధానమునకు కూడా వ్యతిరేకము.

19. చేతిలోని వ్యాజ్యము యొక్క వాస్తవములు ,హైదరాబాదులోని, సిటి సివిల్ కోర్టు రెండవ సీనియర్ సివిల్ జడ్జి సమక్షమున ఉన్న వ్యాజ్యము ఒ.ఎస్. నెం. 580/1988లో వివాదపర్చబడిన హక్కులకు సంబంధించి, ప్రభాకర ఆడిగా మరియు గౌరి [1] మరియు ఇతరులు కేసుపై ఆధారపడిన అప్పీలుదారుకు హాజరైన , విజ్ఞ సీనియర్ శ్రీ.ఎ .సుబ్బారావు న్యాయవాది ,

ఆయన దావా బలపర్చు ఎటువంటి సహాయము అందించలేదు ప్రభాకర ఆడిగ కేసు[1] విషయములో ఒక నమోదు కాబడిన భాగస్వామ్య దస్తావేజులో వాదికిసూట్ షెడ్యూల్ ఆస్థి కేటాయించారు మరియు అట్టి ఆస్థి అతని స్వాధీనములోఉన్నది.ప్రతివాది , కుటుంబములోని విభజన వలన, భూమిలోనికొంత భాగము కేటాయించారు. వాది నమోదు కాబడిన భాగస్వామ్య దస్తావేజు ప్రకారము తన భాగమునకు వచ్చియున్న వ్యాజ్య సూట్ షెడ్యూల్ మీద జోక్యము ఏర్పడినప్పుడు, శాశ్వత ఇంజక్షన్ కొరకు దావా దాఖలుకాబడినది.

20. పైన చెప్పబడిన దావాలో , శాశ్వత ఇంజక్షన్ కొరకు డిక్రీ వలన బాధ పడుతూ , కోర్టు నిర్ణీతఋణగ్రస్తుడు మృతి చెందినాడు ఇంజక్షన్ డిక్రీ యొక్క అతిక్రమణలో కోర్టు నిర్ణీత ఋణగ్రస్తుని వారసులు , డిక్రీ – పొందిన వాని నుండి , బలవంతంగాస్వాధీనత నుండి విడగొట్టుటకు ప్రయత్నించినారు , డిక్రీ – పొందిన వారు అమలు దరఖాస్తు దాఖలు చేసినారు , కోర్టు నిర్ణీత–ఋణగ్రస్తుల వారసులు, డిక్రీ వలన బద్ధులు కారని, అమలు పరచు న్యాయస్థానము నిర్ణయించినది అటువంటి ఉత్తర్వు , ఉన్నత న్యాయస్థానము నందు ప్రశ్నించబడినప్పుడు , అట్టి రిట్ దరఖాస్తు అనుకూలముగా స్వీకరించబడినది. శాశ్వత ఇంజక్షన్ కొరకు డిక్రీ కోర్టునిర్ణీత–ఋణగ్రస్తుని వారసుల మీద అమలు పర్చవీలు కాదని ఉన్నత న్యాయస్థానము నిర్ణయించినది , ఎందుకనగా ఇంజక్షన్ ఉత్తర్వు భూమితో పాటు ప్రయాణించదు కనుక. ఆర్డరు 21తో కలసి చదువబడు, సి.పి.సి. నందలి సెక్షన్–50 , సి.పి.సి.లోని రూల్ 32 , లను అన్వయిస్తూ , ఈ న్యాయస్థానము, అటువంటి డిక్రీని చట్టపరమైన వారసులపై వ్యతిరేకంగా అమలు చేయవచ్చునని నిర్ణయించినది కానీ , అదే సమయంలో , ప్రతివాదుల తరుపున హాజరైన లెర్నెడ్ సీనియర్ న్యాయవాది , శ్రీ బి. ఆది నారాయణ రావు ఆధారపడిన తీర్పు నందలి పేరా 25 , ఈ క్రింది విధంగా చదువబడును :

"**25.**మా పరిగణించబడిన అభిప్రాయములో ప్రస్తుత విషయములోని దావాలోన్యాయ నిర్ణయము చేయబడినహక్కు,మరియు వారసత్వము వలన పొందదగిన మరియు విభజన చేయదగిన, వివాదము చేయబడిన ఆస్తి , ఇంజక్షన్ మంజూరు చేయుటకు ఆధారముగా నమోదు చేయబడిన, నిశ్చయించిన ప్రకటనలు, డిక్రీ– పొందిన వారి చట్టబద్ధ వారసుల లబ్ధిని స్థిరపర్చుటే కాకుండా , కోర్టు నిర్ణీత ఋణగ్రస్తుల యొక్క చట్టబద్ధ వారసులను బద్ధులను చేయును.డిక్రీపరిష్కారమునకు ముందు ,కోర్టు నిర్ణీత ఋణగ్రస్తులు మృతి చెందినచో , సెక్షన్–50, సి .పి.సి. నుండి స్పష్టమైనది ఏమనగా , దానినిచట్టబద్ధ వారసులపై అమలు పర్చవచ్చును. సెక్షన్–50 ఒక ప్రత్యేక డిక్రీకి మాత్రమే పరిమితము కాదు. చనిపోయిన నిర్ణీత ఋణదాత

యొక్కచట్టబద్ధ వారసులపై కూడా ఇంజక్షన్ డిక్రీ అమలు పర్చ వచ్చును. “ వ్యక్తి యొక్క చర్యకు గల హక్కువ్యక్తితోనేమృతి చెందును”అను సూత్రము , ఈ న్యాయస్థాన గిరిజానందిని దేవి మరియు వి. జేంద్ర నారాయణ్ చౌదరి , ఎ.ఐ.ఆర్. 1967 ఎస్.సి. 1124 తీర్పునందు సూచించినట్లుగా, కొన్ని తరగతులకు చెందిన కేసులకు మాత్రమేపరిమితము మరియు వివాదము చేయబడిన హక్కు వారసత్వము చేత పొందగినదైనప్పుడు సాధారణముగా డిక్రీ రద్దు కాదు , మరియు డిక్రీ పొందిన వారి చట్టబద్ధమైన వారసులచే మరియు కోర్టు – నిర్ణీత ఋణగ్రస్తులకు వ్యతిరేకముగా లేక అతని చట్టబద్ధ వారసులు మీద అమలు పర్చవచ్చును. వ్యాజ్యము మరియు ఇంజక్షన్ఉత్తర్వుజీవించి ఉన్నప్పుడు మరలా ఇంకొకసారి , కోర్టు నిర్ణీతఋణగ్రస్తులకుచట్టబద్ధమైన వారసులకువిరుద్ధముగా వివాదము చేయమని డిక్రీనిపొందడం ప్రభుత్వ విధానమునకువిరుద్ధము.సందేహము లేదు,సాధారణముగాఇంజక్షన్ ఉత్తర్వు కొరకు డిక్రీ భూమితో పాటు పోజాలదు. శాసన సంబంధమైన నిబంధనలు లేనప్పుడు, దానిని అమలు పర్చజాలము. ఏది ఏమైనప్పటికి, సి.పి.సి.లోని సెక్షన్–50లో ఉన్న నిర్ధిష్ట నిబంధనలు దృష్ట్యా,అటువంటి డిక్రీని,చట్టబద్ధమైన వారసులపైఅమలు చేయవచ్చును.’’

21. పైన చెప్పిన తీర్పును చదివినప్పుడువివాదము చేయబడిన హక్కులపై, అమలు పర్చదగు డిక్రీ ఆధారపడి ఉండునని విశదమౌతున్నది. చేతిలో ఉన్న కేసులో , అసలు డిక్రీ , భాగస్వామ్య దస్తావేజులో కక్షిదారుడైన ప్రతివాదుల పూర్వీకునకు విరుద్ధముగా పొందబడినది భాగస్తులలో ఒకరి మరణం వలన , భాగస్వామ్యము దానంతటఅదే శాసన పూర్వీకముగా చట్టము యొక్క చర్య వలన 1932, భారత భాగస్వామ్య చట్టములోని సెక్షన్– 42 (సి) క్రిందిగా రద్దుకాబడును. ప్రతివాదులు, భాగస్వామ్య సంస్థలో కక్షిదారులు కానప్పుడు , అప్పీలుదారుని పూర్వీకుడుచే పొందబడిన డిక్రీకి బద్దులు కాజాలరు భాగస్వామ్య సంస్థ నుండి ఎటువంటి సంపదలు , మరియు భాద్యతలు పొంద జాలరు ప్రతివాదుల యొక్క కేసు ఉన్నప్పుడు ,అసలు అప్పీలుదారు పొంది యున్న డిక్రీ ప్రతివాదులపై అమలు చేయవీలు కాదు.

22. ఇది కూడా గమనించవల్సి యున్నది , స్వర్గీయ శ్రీమతి హష్మతున్నీసా బేగం , జీవిత కాలంలో, ఆమె తేది. 26–06–1977లో భాగస్వామ్య దస్తావేజు క్రింది ఏర్పాటు చేయబడిన భాగస్వామ్య సంస్థ యొక్క రద్దును మరియు లెక్కల అప్పగింతను కూడా కోరుతూ , హైదరాబాదులోని సిటీ సివిల్ కోర్టు VII సీనియర్ సివిల్ న్యాయమూర్తి , సమక్షములో, ఒ.ఎస్. నెం. 1061/1990 అను వ్యాజ్యమును , కూడా దాఖలు చేసినారు. అది ఒక విధమైన భాగస్వామ్యమనునది నిజమే , కానీ కక్షిదారులు ఒక్కరే స్వర్గీయ శ్రీమతి హష్మతున్నీసా బేగం

దాఖలు చేసిన వ్యాజ్యము స్వర్గీయ శ్రీ జయ నారాయణ్ మిశ్రా యొక్క పూర్వీకుడు , వ్యాజ్యము అపరిష్కృత సమయములో భాగస్తులలోఒకరి మృతి చెందిన దృష్ట్యా, మూడవ కక్షిదారుని ప్రవేశ పెట్టుటకు వీలు లేదని వ్యాజ్యమును కొట్టి వేయాలని ఐ.ఎ.నెం. 1649/1997 దాఖలు చేసినారు. భాగస్వామ్యము రద్దైవున్నదని స్వర్గీయ శ్రీ జయ నారాయణ్ మిశ్రా యొక్క కేసు ఏమైనప్పటికి,తేది. 14-04-1982 భాగస్వామ్య దస్తావేజు నుండి వెలువడిన , ఇలాంటి పరిస్థితిలో, కోర్టు నిర్ణీత ఋణగ్రస్తుడు యొక్క చట్టబద్ధ వారసులు పై డిక్రీ అమలు పర్చవచ్చునని అప్పీలుదారుడు కోరినారు. ప్రతివాదులు భాగస్వామ్య దస్తావేజులో కక్షిదారులు కానందున , మరియు భాగస్వామ్యము రద్దైనని , భాగస్వామ్యములోని ఒక మరణము దృష్ట్యా , భాగస్వామ్య సంస్థ నుండి ప్రతివాదులు ఆస్థుల లాభాన్ని పొంది యుండలేదని , అప్పీలుదారుల పూర్వీకులు పొంది యున్న డిక్రీ , ప్రస్తుత ప్రతివాదులపై అమలు పర్చజాలదు ,అనునది మా యొక్క అభిప్రాయము.

23. పైన పేర్కొన్న దృష్ట్యానే సి.పి.సి.లోని 47వ సెక్షన్ రీత్యా ప్రతివాదులు క్రింది న్యాయస్థానములో దాఖలు చేసిన దావాను సరియైనదిగా తీర్మానించినారని మేము భావిస్తున్నాము. మరియు అప్పీలుదారులు వేసిన సివిల్ రివిజన్ పిటిషన్ ను కొట్టి వేస్తూ , క్రింది న్యాయస్థానము వారి ఉత్తర్వులను నిర్ధారించుటలో ఉన్నత న్యాయస్థానము ఎటువంటి తప్పిదము చేయలేదు.

24. ఈ అప్పీలులో మాకు సహేతుకమైన తీర్పులో మేము జోక్యము కలుగచేసుకొనుటకి ఎటువంటి విశిష్టతకన్పించలేదు.

25. ఆ ప్రకారంగా ఈ సివిల్ అప్పీలు కొట్టి వేయబడినది. కోర్టు ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వబడలేదు.

...............న్యాయమూర్తి
( ఇందు మల్హోత్రా )

..............న్యాయమూర్తి
(ఆర్. సుభాష్ రెడ్డి)

న్యూఢిల్లీ
అక్టోబర్ 18, 2019

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.